# ప్రభుత్వం, జెఏసీ మధ్య జరిగిన ఒప్పందం
# మంచి ఫలితాలు - కొన్ని పరిమితులు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఏసీ) ఆధ్వర్యంలో గత సంవత్సరకాలంపైగా జరిగిన పోరాటాల ఫలితంగా ఈ నెల 23న ప్రభుత్వంతో చర్చలు జరిగి ఒక ఒప్పందానికి రావటం జరిగింది. ఈ చర్చల్లో **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్)** తరపున రాష్ట్ర అధ్యక్షులు ఎన్. నారాయణ, సహాధ్యక్షులు పి. బాబురెడ్డి పాల్గొన్నారు. 11 సమస్యలపైన ఒప్పందం జరిగింది. ఇందులో మంచి ఫలితాలు వున్నాయి, కొన్ని పరిమితులూ వున్నాయి.

### హెచ్ఆర్ఏ 2% పెరుగుతుంది. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ 6/12/18/24 సం॥లు.

గ్రామీణప్రాంత ఇంటి అద్దె భత్యం 10 శాతాన్ని 12%కి, పట్టణప్రాంత హెచ్ఆర్ఏ 12.5 శాతాన్ని 14.5% శాతంకి పెంచటం జరిగింది. ఈ రెండు శాతం పెరుగుదలతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో అత్యధికులకు సగటున రు. 500 లు జీతం పెరుగుతుంది. అయితే ఈ పెరుగుదల వచ్చే ఏప్రిల్ నుండి అమల్లోకి వస్తుంది. కానీ 12.5% హెచ్ఆర్ఏ వున్న 10 జిల్లా కేంద్రాల్లో 20% కావాలనే డిమాండ్ నెరవేరలేదు. ఈ విషయాన్ని 2011 జనాభా లెక్కల వివరాలు వచ్చిన తర్వాత పరిశీలనలోకి తీసుకోవాలనే నెపంతో పక్కన పెట్టటం జరిగింది. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ఫ్రీక్వెన్సీని 6/12/18/24 సంవత్సరాలకు మార్చటం గొప్ప విషయమే. రెగ్యులర్ ప్రమోషన్ అవకాశం రాని వారికి ప్రోత్సాహంగా వుండే అప్రయత్న పదోన్నతి యిప్పటిదాకా 8 ఏళ్లకు ఒకసారి వచ్చేది యిక నుండి 6 సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. ప్రమోషన్ స్కేల్ పొందే కాలపరిమితిని రెండేళ్లు తగ్గించటం జరిగింది. దీనితో మొత్తం సర్వీస్‌లో మూడుసార్లు ప్రమోషన్ స్కేల్స్ పొందే పథకం నాలుగుసార్లకు పెరిగింది. అయితే ఈ మార్పు పీఆర్‌సీ అమల్లోకి వచ్చిన 2008 జులై నుండి కాకుండా 2010 ఫిబ్రవరి నుండి అమల్లోకి వస్తుందని నిర్ణయించటం వలన కొంతమందికి అసంతృప్తి కల్గిస్తుంది.

### స్పెషల్ విద్యావాలంటీర్, అన్‌ట్రైన్డ్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు
### ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటీస్ విధానం రద్దు

ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఉపాధ్యాయుల అన్‌ట్రైన్డ్ సర్వీసు మరియు స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్‌కి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించటం ఒక చరిత్రాత్మక విజయం. డిఎస్‌సి 2002 (అన్‌ట్రైన్డ్) ద్వారా అపాయింట్ అయిన ఎస్‌సి, ఎస్‌టి, బీసీ టీచర్ల స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్‌ని రెగ్యులర్ సర్వీస్‌గా పరిగణించాలనేది అసలు డిమాండ్. దానిపైన జరిగిన చర్చలో సామాజిక న్యాయం కోణంలో యుటియఫ్ చేసిన వాదనలు అన్‌ట్రైన్డ్‌గా అపాయింట్ అయిన అందరికీ వర్తించేందుకు దారితీసింది. యుటియఫ్ సాధించిన జి.ఓ. 748, పీఆర్‌సీతో వచ్చిన జి.ఓ. 178 ఆధారంగా స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్‌తో సహా అన్‌ట్రైన్డ్ సర్వీస్‌ని అప్రెంటీస్ సర్వీస్‌గా పరిగణించాలని, పీఆర్‌సీ వచ్చిన తద్వారా అన్‌ట్రైన్డ్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు యివ్వాలనే వాదనను మంత్రులు, అధికారులు అంగీకరించక తప్పలేదు. స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్‌ని రెగ్యులర్ సర్వీస్‌గా పరిగణింపచేస్తే దాని ఆధారంగా అన్‌ట్రైన్డ్ సర్వీస్‌కి కూడా నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించగలమని యుటియఫ్ చేసిన నిరంతర కృషి ఫలించింది. దీనితో ఫలానా సంవత్సరం, ఫలానా డిఎస్‌సి అనే దానికి పరిమితం కాకుండా ఎప్పుడు అపాయింట్ అయినా ఎస్‌సి, ఎస్‌టి, బీసీ ఉపాధ్యాయుల అన్‌ట్రైన్డ్ సర్వీస్‌కి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు పొందే అవకాశం లభించింది.

ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటీస్ సర్వీస్ విధానం రద్దు చెయ్యటానికి ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వాన్ని ఒప్పించటం మరో ముఖ్యమైన విజయం. పీఆర్‌సీ సిఫార్స్ చేసినా ప్రభుత్వం ఒప్పుకొంటేనే అప్రెంటీస్ విధానం రద్దవుతుంది. ఈ ఒప్పందంతో ఆ పని చేశాం. దీనిపైన జీ.ఓ. తీసుకోవాలి. అయితే ఎప్పటి నుండి అమల్లోకి వస్తుందనేది ఒప్పంద పత్రంలో నిర్దిష్టంగా లేదు. ఈ డిఎస్‌సి (2008)తోనే అమలు చెయ్యాలనే విషయాన్ని గట్టిగా చెప్పటం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు ఆ విధంగా రాకపోతే మళ్లీ ఉద్యమించాల్సి వస్తుంది. అసంబద్ధమైన అప్రెంటీస్ విధానాన్ని అంతం చెయ్యాలనేది యుటియఫ్ పంతం. పదిహేనేళ్ల నిరంతర పోరాటాల ఫలితంగా ఈనాటికి సాధించగలిగాము. అందుకే యిది చరిత్రాత్మక విజయంగా నిలుస్తుంది.

### ఆరోగ్యశ్రీ కార్డులు, గ్రాట్యూటీ రు. 8 లక్షలు, మహిళలకు 45 రోజుల ప్రత్యేక సెలవు

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఆరోగ్య కార్డుల సమస్య పరిష్కారానికి ఈ ఒప్పందంతో ఒకడుగు ముందుకు వేయటం జరిగింది. ఇందులో ప్రభుత్వ పట్టుదల, జెఏసీ డిమాండ్ రెండూ కలగాపులగంగా వున్నాయి. ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌లో భాగంగానే హెల్త్‌కార్డులు యిచ్చి స్కీమ్‌ని ప్రారంభిస్తారు. 6 నెలల తర్వాత జెఏసీ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేస్తారు. అందులో ఉద్యోగుల ప్రతినిధులుగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం గల పదిమంది వుంటారు. ప్రభుత్వం తరపున కొందరు వుంటారు. స్టార్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు కూడా వుంటారా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేదు. ప్రైవేట్ కంపెనీ చేతుల్లో పెట్టొద్దని జెఏసీ పదే పదే చెప్పిన విషయం విదితమే. ప్రత్యేక ట్రస్ట్‌కి కూడా చైర్మన్‌గా ముఖ్యమంత్రే వుంటారనే విషయం విస్పష్టం. ఆ విధంగా ఏర్పాటయ్యే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా పథకం అమలయ్యే తీరుని రెండు సంవత్సరాల తర్వాత సమీక్షించటం జరుగుతుంది. ఉద్యోగుల జీతాల నుండి విరాళాలు వసూలు చేయటం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా వైద్య సేవలు అందించటం అనే ప్రభుత్వ వైఖరి యదాతథం. ఏదో విధంగా హెల్త్‌కార్డులు కావాలని ఉద్యోగులు,

పెన్షనర్‌లు వత్తిడి చేస్తున్నారనే కారణంతో జెఏసీ ఈ మేరకు అంగీకరించటం జరిగింది. కానీ ఈ పథకాన్ని ఉద్యోగులకు సానుకూలంగా మలచటానికి యింక చాలా కృషి చేయాల్సి వుంటుంది. ఎయిడెడ్ టీచర్లకు కూడా హెల్త్‌కార్డ్‌లు యిస్తామని ప్రభుత్వం గతంలోనే హామీ యిచ్చింది.

గ్రాట్యూటీ గరిష్ఠ పరిమితి రు. 7 లక్షల నుండి రు. 8 లక్షలకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రు. 10 లక్షలకు పెంచాలనే డిమాండ్ పరిమితంగానే నెరవేరింది. 1198 మంది పంచాయితీ కార్యదర్శులు, 1500 మంది పట్టు పరిశ్రమలో పనిచేస్తున్న కంటింజెంట్ ఉద్యోగుల సర్వీస్‌లను రెగ్యులర్ చేసే సమస్యలను పరిష్కరించటం జరిగింది. మహిళా ఉద్యోగులకు గర్భసంచి ఆపరేషన్ జరిగినప్పుడు సివిల్ సర్జిన్ సిఫార్స్ మేరకు 45 రోజులపాటు ప్రత్యేక సెలవు మంజూరు చేయటం అనేది మహిళల కోసం సాధించిన విజయం. అయితే కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులతో సమానంగా రెండు సంవత్సరాల 'చైల్డ్‌కేర్‌లీవ్' కావాలనే డిమాండ్ నెరవేరనే లేదు.

జెఏసీ పోరాట ఎజండాలో అగ్రస్థానంలో వున్న ఖాళీ పోస్టుల భర్తీ, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ మాత్రం పరిష్కారానికి నోచుకోలేదు. లక్షలాది పోస్టులు ఖాళీగా వున్నాయనే విషయాన్ని ప్రభుత్వం అంగీకరించటం లేదు. ప్రభుత్వ అవసరం మేరకు జూనియర్ అసిస్టెంట్, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్లను నియమించటం జరుగుతుంది అని మాత్రమే ఒప్పంద పత్రంలో పేర్కొన్నారు. మొత్తం మీద జెఏసీ పోరాట ఫలితంగా కొన్ని సమస్యలపైన మంచి ఫలితాలే లభించాయి. రాష్ట్రంలో నెలకొన్న యింతటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా యిలాంటి ఫలితాలు సాధించటం గొప్ప విషయమే. అయితే మిగిలిన సమస్యల పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమాల కోసం వేచి చూడాలి. ఈ ఒప్పందంతో వచ్చిన ప్రయోజనాలను అమలు జరిపించటానికి యుటియఫ్ కృషి చేస్తుంది.

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి

---

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**AGREEMENT BETWEEN THE GOVERNMENT AND JOINT ACTION COMMITTEE OF EMPLOYEES, TEACHERS, WORKERS AND PENSIONERS ANDHRA PRADESH**

In pursuance of the detailed deliberations between the Government and the Chairman and members of Joint Action Committee of Employees, Teachers Workers and Pensioners, the following was agreed to on 23.01.2011 :-

i. The existing rate of House Rent Allowance of 10% to be enhanced to 12% and the rate of House Rent Allowance from 12.5% to be enhanced to 14.5% with effect from 1st April, 2011.
ii. The existing Automatic Advancement Scheme of 8/16/24 years is to be modified as 6/12/18/24 years with effect from 1.2.2010
iii. Health Cards: Rajiv Arogyasri Trust will operate the scheme formulated by the HM&FW Department with the modification that the representatives of employees who are permanent members in the Joint Staff Council (State Level) will be 'co-opted here. A separate Trust will be formed within six months. The Scheme will be reviewed after two years.
iv. Two notional increments will be sanctioned to the untrained teachers belonging to SC, ST and BC categories and Special Vidya Volunteers for the period of untrained service on the date of entry into regular time scale.
v. Existing ceiling on DCRG is to be enhanced from Rs.7.00 lakhs to Rs.8.00 lakhs with effect from 1.4.20 II.
vi. Medical Invalidation Scheme for 1198 Panchayat Secretaries working on contract basis would be worked out within one month as per Court Orders.
vii. The issue of regularization of 1500 Full , Time Contingent employees working in Sericulture Department will be considered as per Rules.
viii. The issue of house sites will be considered ' after final outcome of the case pending in Hon'ble Supreme Court. The lands already alienated in favor of employees' housing societies and also those earmarked for alienation would not be allotted or alienated to others.
ix. Filling up vacant posts (Class-lV/Junior Assistant / Typist / Drivers) will be considered according to Government needs.
x. All the recommendations of the Ninth Pay Revision Commission including abolition of apprenticeship to teachers will be considered and orders will be issued accordingly.
xi. Special Leave as recommended by Civil Surgeon up to a maximum of 45 days will be sanctioned for women employees who undergo hysterectomy operation.

The Joint Action Committee of Employees, Teachers and Workers has agreed to drop all further agitation programmes and co-operate with the Government to carry out all the development programmes of the Government.